www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 28, సెప్టెంబర్ 2025 పేజీలు 4



# చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలి

- వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి

*వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):*

ప్రస్తుత ఆధునిక యుగంలో చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే యువతకు ఉద్యోగాలు లభిస్తాయని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్లే పల్లి హైదరాబాద్ ఐటిఐ కళాశాల ప్రాంగణం నుండి నాలుగు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతోపాటు రాష్ట్రంలోని 65అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వం-ర్చువల్‌గా ప్రారంభిం చారు. వనపర్తిలోని నాగవరం శివారులో ఐటిఐ కళాశాల ప్రక్కన 6.76 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన అడ్వా న్స్ టెక్నాలజీ సెంటర్‌ను సైతం ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన ఎటిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మెగారెడ్డి, ప్రణాళికా సంఘం మిగతా 2లో..







# ప్రకృతితో మమేకమయ్యేది బతుకమ్మ పండగ

- అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్

*వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):*

ప్రజలు ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అన్నారు. శనివారం సా యంత్రం ఐడిఒసి ప్రాంగణంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు అదనపు కలెక్టర్ రెవెన్యూ సందర్శించారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమకు పూజలు చేసారు. రెవెన్యూ, క్రీడలు, ప్రణాళిక, ఆర్ అండ్‌బి, సివిల్ సప్లై, ఎంప్లాయిమెంట్ ఉద్యోగులు బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలు వేసి ఆటలు ఎంతో ఆకర్షించాయి. ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, డి సెక్షన్ సూపరిండెంట్ మదన్, ఏడి సర్వే బాలకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు తెలంగాణకు తలమానికం

- సాహసోపేతమైన నిర్ణయం
- రిజర్వేషన్లను అడ్డుకుంటే బీజేపీ బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

*వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):*

దేశ చరిత్రలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం అభినందనీయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందర్భంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు మిగతా 2లో..




# 'డబుల్' ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం

2

- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



# బీసీ రిజర్వేషన్లు తెలంగాణకు తలమానికం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన పాదయాత్ర ద్వారా దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అడుగు అడుగున ప్రజలతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కుశలంగా నిశితంగా పరిశీలించిన రాహుల్ గాంధీ తోపాటు సోనియాగాంధీ కామారెడ్డి ఎన్నికల బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ లో భాగంగా చేస్తున్న ఇచ్చిన హామీ మేరకు మాటకు కట్టుబడి 42% రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొంతమంది బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన బిసి వ్యతిరేకవాదులు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి సహకరించకుండా బీసీ బిల్లు ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా బిజెపి పార్టీ నాయకులు తెలంగాణ నుంచి గెలుపొందిన 8 మంది ఎంపీలు బీసీల పట్ల చిత్తశుద్ధి చూపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే బీసీలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యుగేందర్ గౌడ్, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, వనపర్తి పట్టణ మాజీకౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారు ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలి

- **బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి**

**నాచారం, సెప్టెంబర్ 27 (నేటి ఫోకస్ న్యూస్):**

నాచారం ఓల్డ్ విలేజ్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆజాద్ హిందూ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్గనైజర్ సాయి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రులకు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగిరి మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై సత్యనారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.







# చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దానితో పాటుగా సాంకేతికపరంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుం టున్నారని తెలిపారు. వనపర్తి జిల్లాలోని అడ్వాన్స్ టెక్నాల జీ సెంటర్ ఏర్పాటుకు రూపాయలు 45.15కోట్ల నిధులు ఖర్చవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం 6.76కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మిగతా నిధులు మొత్తం టాటా సంస్థ వారు భరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు పాస్ అయితే ఉద్యోగాలు రావడం లేదని గ్రహిం చిన రాష్ట్ర ముఖ్యమంత్రి టాటా సంస్థ వారితో మాట్లాడి పరిశ్రమలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని శిక్షణ ద్వారా విద్యార్థులకు అందించి పరిశ్రమలలో ఉపాధి పొందే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో టాటా సంస్థ వారితో సమన్వయం చేసుకొని సంవత్సర కాల వ్యవధిలోనే మల్లెపల్లిలో 4, రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభోత్సవం చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కేవలం థియరీ కొంత ప్రాక్టికల్ చదువులతో డిగ్రీలు పూర్తి చేస్తే ఉద్యోగాలు రావడంలేదని అందుకే టాటా సంస్థ వారితో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–సెప్టెంబర్ 27:**

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేవరకు పోరాటం ఆగదని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు పట్టణంలోని శనివారం 9వ రోజు డబల్ బెడ్ రూమ్‌ల సాధన కోసం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్రూంలో లబ్ధిదారులతో మహాధర్న జరిగింది. అనంతరం కార్యాలయం ఏవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం వారు స్పందించి మీరు ఇచ్చిన డిమాండ్లను కలెక్టర్‌కు పంపిస్తామని పరిష్కారం అయ్యేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ ధర్నా అనంతరం జరిగిన సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం పంచకుండా పేదలను మోసం చేసిందని ఐదు లక్షల డబుల్ బెడ్ రూములు కడితే రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే పేదలకు పంచారని వారు అన్నారు. ఈ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాల అయినప్పటికీ కూడా పాత ప్రభుత్వ పద్ధతుల్లోనే పోతా ఉంది తప్ప, కొత్తగా ఈ ప్రభుత్వంలో పేదలకు వచ్చింది ఏమీ లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులకు భూ పోరాటాలు , నిర్బంధాలు కొత్తేమి కాదని, రాష్ట్రంలో చాలా జిల్లా కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను పోరాటం చేసి పేదలకు సాధించి పంచిన ఘనత సిపిఎం పార్టీదని వారు ఈసందర్భంగా గుర్తుకు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం పేదలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు అన్నారు. తొర్రూర్ లో 20084 ఇండ్లు కట్టి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇక్కడ ఉన్నటువంటి



ప్రభుత్వానికి అధికారులకు పంచాలని సోది లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. తొర్రూర్ల పేదలు చేసే పోరా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేదలకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి డబల్ బెడ్ రూములు పంచకుండా పాత పద్ధతులను పోతే గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని పేదల ఆగ్ర ఆవేశాలకు లోన్ కావాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ లోని పంచాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సోమిరెడ్డి, దర్గయ్య, సాంబయ్య, యాకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సోమయ్య, జితేందర్, ఉమా గాని యాకయ్య, అమీర్, బొల్లం మమత, ధర్మయ్య,శోభ, షమీనా, వరలక్ష్మి, అరుణ, రేణుక, అమీనా భవాని గడల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)–సెప్టెంబర్ 27:**

శనివారం డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్,త్రివేణి పారామెడికల్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి విద్యార్థులు, అధ్యాపకులు ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లు జాటోతు రమేష్, బి.అశోక్ మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి మనదని, కష్టాలు మరిచేలా చేసే అరుదైన పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అశోక్, డైరెక్టర్లు మచ్చసాగర్, భూక్య శ్రీను నాయక్, ఎస్సీ బాలికల వసతి గృహ వార్డెన్ మధురిమ, అధ్యాపకులు సురేష్, విజయ, సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.







# బీసీల మనోభావాలను గుర్తించిన రేవంత్ సర్కార్

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేసింది
- బీసీ రిజర్వేషన్లకు అడ్డు తలిగితే పుట్టగతులు ఉండవు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి/నేటి ఫోకస్ న్యూస్:** బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచి జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల మనోభావాలను గుర్తించిందని బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడంపై బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్న బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ స్వాగతిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం చూస్తుంటే బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు సగానికి పైగా తగ్గించి నట్టేట ముంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ బీసీల రిజర్వేషన్లపై ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై లెక్కలు తేల్చి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా, ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు పంపించిన కూడా ఆమోదం తెలపడం లేదని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్లపై అడ్డు తగిలితే ఏ పార్టీకైనా, ఏ వ్యక్తికైనా పుట్టగతులు ఉండవని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లపై అడ్డు తగిలినప్పటికీ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో విడుదల చేయడంపై బీసీలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు నాగరాజు, నరేందర్ సాగర్, గంగాధర్ గౌడ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ సవరణలతో ఊరట

**నాచారం, సెప్టెంబర్ 27 (నేటి ఫోకస్ న్యూస్):** నాచారం డివిజన్‌లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో జీఎస్టీ అభియాన్ జరిగింది. జిల్లా సభ్యుడు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబాల కోసం కేంద్రం చేపట్టిన జీఎస్టీ సవరణలకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. జిల్లా నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, గోపాల్ గౌడ్ మాట్లాడుతూ, "జీఎస్టీ సవరణలతో గృహావసర వస్తువులు, కూరగాయలు, పప్పులపై పన్ను భారంలో తగ్గుదల రావడంతో ధరలు తగ్గాయి. ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభిస్తోంది. మోడీ తీసుకున్న ఈ నిర్ణయం పేదల మనసు గెలిచింది" అని అన్నారు. బీజేపీ నేతలు పలు షాపులను సందర్శించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వ్యాపారులు, విని యోగదారులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ మార్పులు చిన్న వ్యాపారులను ప్రోత్సహించడమే కాకుండా పన్ను విధానాన్ని పారదర్శకంగా చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రతినిధి పోత గాని గోపాల్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగి రి మోహన్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు అభి షేక్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చంద్రమౌళి, ఉప్పల్ మహిళ కన్వీనర్ అనిత పద్మారెడ్డి, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, యువమోర్చా నాయ కులు బాలకృష్ణ, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, ఆనంద్ గుప్తా, రమేష్, శ్రీనివాస్ యాదవ్, దర్శనాల వెంకటేష్, మూల వెం కటేష్, వరలక్ష్మి, లావణ్య, పార్వతి, నారాయణ రెడ్డి, వెంక టేష్ బ్యాంకు, కిషోర్, బాల, నవీన్ పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి చాటుకున్న రేవంత్ ప్రభుత్వం

- ఎన్ఎస్‌యుఐ యువ నాయకులు బి.శ్రీకాంత్

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):** బీసీ రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి చాటుకుందని ఎన్ ఎస్ యు ఐ యువ నాయకులు బి. శ్రీకాంత్ అన్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి పిలుపుమేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదం తెలుపుతూ జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు తదితరాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొనసాగిస్తూ సామాజిక విద్యాపరమైన సమానత్వం వెనుకబడిన వర్గాల వారికి విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అరవింద్, గంధం కుమార సంగకర, అనిల్ కుమార్, సుకుమార్, అశోక్, శివకుమార్, భాను యాదవ్, శరత్, నరేష్ యాదవ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ యంతి వేడుకలను శనివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న ధీర చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీది అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం పరితపించిన ప్రముఖుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు రాజేంద్రప్రసాద్, బీసి. సంక్షేమ శాఖాధికారి ముజాహిద్దీన్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు, సామాజికవేత్త రాజారాం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాబుజి విగ్రహ ఆవిష్కరణ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 27:**
చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ కార్యవర్గము పద్మశాలి సేవ సమాజము అధ్యక్షులు శ్రీ మేకల జనార్ధన్ కార్యవర్గము ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతిని పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ స్థానిక శాసనసభ్యులు శ్రీ చింత ప్రభాకర్ చేతులమీదుగా ఆవిష్కరించబడినది. ఇట్టి కార్యక్రమమునకు నాయకులు చింత సాయి తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సీతా వైద్యం కిషోర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కుమార్తపు మురళి, డాక్టర్ సోమ చంద్రశేఖర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంకట హరిహర కిషన్, గుండు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పార్టీల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ చింత గోపాల్, మాజీ కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, ఇంద్ర మోహన్ గౌడ్, టీచర్ ఆగడి రేణుక శివ, పిల్లోడి విశ్వనాథం , మొహబిన్, సభాధ్యక్షులు శ్రీ అంబటి విశ్వనాథం, మేనేజర్ చిలువరి వెంకటేశం, గడీల గణేశం, గోనె శంకర్, మునిపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు చిలువరి రవికుమార్, కుల దైవం అధ్యక్షులు అడ్డగట్ల మనోహర్ కార్యదర్శి ఎం మల్లేశం, కోట రవీందర్, చింత శేఖర్, మునిపల్లి రామకృష్ణ, గుజ్జరి శ్రీశైలం, యువజన అధ్యక్షులు పని కృష్ణ, పద్మ దుర్గయ్య, ఉడుత సురేష్, చిలివేరి జగదీశ్వర్, పాశికంటి రమాకాంత్, మాదాసు నరేష్, భీమనపల్లి నర్సింలు, కొంగరి ప్రభు, సోమశంకర్, ఆటిపాముల కృష్ణ, నామ రామచందర్, మాజీ ఎంపీటీసీ పేట శ్రీనివాస్ శ్రీకాంత్, కోట రుక్మయ్య, పి.రాజు, ఆర్.జగదీశ్వర్, చందు బట్ల ప్రకాశం, లింగం, రాము, ఏ.శంకర్, మునిపల్లి మనోహర్, చీకుర్తి అంబయ్య, సదాశిపేట పద్మశాలి మరియు బిసి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై జివో వచ్చింది

- మరోమారు హైకోర్టును ఆశ్రయించిన మాధవరెడ్డి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 27:**
బీసీ రిజర్వేషన్లపై మరోసారి హైకోర్టును మాధవరెడ్డి ఆశ్రయిం చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. దీనిపై హౌజ్ మోషన్ పిటిషన్‌కు అనుమతి కోరారు. హైకో ర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఇది ఉంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ నిన్న ప్రభుత్వం జీవో జారీ చేసింది. మూడు రోజుల క్రిత మే ఈ రిజర్వేషన్లపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూ డుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుటెటెం గారి మాధవరెడ్డి పిటిషన్ వేశారు. అయితే.. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్‌ను విచారించలేమని కోర్టు స్పష్టం చేసిం ది. నిన్న జీవో విడుదల కావడంతో మరోసారి కోర్టును పిటిషనర్ ఆశ్రయించారు.

## హైదరాబాద్ వరదబాధితులకు అండ

- జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 27:**
హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీట మునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.





# కొండా లక్ష్మణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఉద్యాన రంగ అభివృద్ధికి పాటుపడదాం

- మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య

**పెద్దమందడి, (నేటి ఫోకస్ న్యూస్):**
శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జన్మ దిన వేడుకల సందర్భంగా ఆయన ఉద్యాన కళాశా ల ప్రాంగణంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉద్యాన విశ్వవిద్యాలయానికి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. నిజాం నవాబుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భారతదేశ స్వా తంత్ర్య పోరాటం, క్విట్ ఇండియా, నాన్ ముల్కీ ఉద్యమం మరియు తెలంగాణ ఆందోళనలో కీలక పాత్ర పోషించడంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన గొప్ప కృషిని డాక్టర్ పి.సైదయ్య గుర్తు చేసుకున్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ బా పూజీ జీవితం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని, తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ పూర్ణిమ మిశ్రా, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ షహనాష్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ పి.గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ జి.విద్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, మిస్టర్ కె. భాస్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బోధనేతర సిబ్బంది జి.నరేందర్, జూనియర్ అసిస్టెంట్, అబ్రహం జూనియర్ అసిస్టెంట్, ఫిజికల్ డైరెక్టర్ మహేష్ విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువుతోనే సంస్కారం

- ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి ర్యాంకులు
- ఉజ్వల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (ఫోకస్ న్యూస్)–సెప్టెంబర్ 27:**
ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు చదువుతోనే సంస్కారమని ఉజ్వల కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్.గార్డెన్ ఫంక్షన్ హాల్ లోహాఫ్రెషర్ పార్టీహబేర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు విద్యతోనే విలువలు పెరుగుతాయని కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించాలన్నారు. సమాజంలో సెల్ఫోన్ భూతానికి అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని వృధా చేసుకుంటున్నారని. సెల్ఫోన్ అవసరం ఉన్నప్పుడే వాడాలని. చాటింగులు. ఇంస్టాగ్రాములు. సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా విద్యార్థులు చెడుహవ్యసనాలైన గుట్కా సిగరెట్. మద్యపానం. డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దు అన్నారు. అదేవిధంగాహవిద్యార్థుల పైన ర్యాగింగ్ చేయొద్దన్నారు. తమ విలువైన కాలాన్ని చదువుపై దృష్టి పెట్టి కష్టపడి చదివినట్లయితే మీ తల్లిదండ్రులు చదువులు నేర్పిన కళాశాల అధ్యాపకులకు గుర్తింపు వస్తుందన్నారు. ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించే దిశగా లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. చదువుతోనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అనంతరం మంచు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకుహా అతిథుల చేతుల మీదగా మెమొంటోతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. పార్టీలో విద్యార్థినీ విద్యార్థులుహావివిధ సాంస్కృతిక కార్యక్రమాలు. డీజే ఆటపాటల ద్వారా పార్టీని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్స్ రఘు వర్ధన్ రెడ్డి, అధ్యాపకులు సునీత, ప్రియాంక, వరలక్ష్మి, జీవిత, స్వాతి, లావణ్య, గంగయ్య, నరేష్, సమీర్, నవాబ్, సంగమేశ్వర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకెళ్తా..

- డ్రగ్స్,సైబర్ క్రైమ్ నిర్మూలనకు మరింత కృషి
- నగర ట్రాఫిక్ కంట్రోల్‌కు సమన్వయంతో కృషి
- నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–సెప్టెంబర్ 27:**
ప్రజల పక్షానే తాము ఉంటామని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని అన్నారు. సైబర్ నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తామని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి శివధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని ఉద్ఘాటించారు. ఇంటెలిజెన్స్‌లో ఎస్పీ స్థాయి నుంచి డీజీ స్థాయి దాకా పనిచేశానని.. తెలంగాణ రాష్ట్రంపై తనకు పూర్తి అవగాహన ఉందని వ్యాఖ్యానించారు. పోలీస్ విభాగంలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. డ్రగ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చాలా చర్యలు తీసుకుందని.. ఈగల్ టీమ్ కూడా చాలా స్ట్రాంగ్‌గా పనిచేస్తోందని నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఒక మహమ్మారి లాగా మారిందని.. ఒక పోలీసుతోనే దీన్ని నిర్మూలన కాదని.. ప్రజల నుంచి కూడా పెద్దఎత్తున సహకారం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ సెక్యూరిటీలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ– సమస్య దేశం మొత్తం పెద్ద సమస్యగా మారిందని చెప్పుకొచ్చారు. మన దగ్గర ఉన్నటువంటి సైబర్ సెక్యూరిటీ– బ్యూరోతో నేరాలను చాలావరకు అరికడుతున్నామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు